


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 12 మే 2024 8 పేజీలు




# మూగబోయిన మైకులు

## - ఇక ప్రలోభాల జాతర



- ఎన్నికల ప్రచారానికి తెర
- ఓటర్లకు గాలం వేయడానికి సిద్ధమైన ఎర
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు.. 144 సెక్షన్ అమలు


2 లో..




సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం శనివారం సాయంత్రం ఆరు గంటలకు ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటినుండి ఆయా పార్టీల ప్రచార రథాలు వాడవాడలా తిరుగుతూ చేసిన ప్రచారం ఈసీ నిబంధనలతో ఆగిపోయింది. వివిధ పార్టీల అభ్యర్థులు గడపగడపకు, ఇంటింటికి తిరిగి చేసిన ప్రచారాలు, కార్నర్ మీటింగ్ లు, రోడ్ షోలు, బైక్ ర్యాలీలు ఆగి పోయాయి. ఇక సైలెంట్ గా చేసే ప్రచారానికి ఆయా పార్టీల నాయకులు తెర లేపారు. వివిధ పార్టీల అభ్యర్థులు ఒక్కోబూత్ కు ఒక్కొక్కరికి బాధ్యతలు అప్పగించగా వారు ఓటర్లను బుజ్జగించే ప్రయత్నంలో బిజీగా ఉన్నారు. నాలుగవ విడత లోక్ సభ ఎన్నికకు ఇంకా ఒక్కరోజే సమయం ఉండడంతో ఎలాగైనా తమ నాయకుడిని గెలిపించుకోవాలని తాపత్రయంతో ప్రలోభాలకు రంగం సిద్ధమైంది.

## పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

- పోలింగ్ స్టేషన్లల్లో ప్రత్యేక వసతులు..
- ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి..
- ఇంటింటికి ఓటరు స్లిప్పుల పంపిణీ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..
- పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు..
- 144 సెక్షన్ అమలు..
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో గట్టి బందోబస్తు
- సీపీ అభిషేక్ మోహంతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి వెల్లడించారు. పోలింగ్ స్వేచ్ఛా యుత, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సర్వం సిద్ధం చేశామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ అభిషేక్ మోహంతి తో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2194 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని చెప్పారు. వీటిలో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు (మిగతా 2లో)



### లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో

## పటిష్టమైన భద్రత

- స్వేచ్ఛా, శాంతియుత, ప్రలోభ రహిత ఎన్నికల నిర్వాహణకు సర్వం సిద్ధం
- వామపక్ష తీవ్రవాద ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బలగాలు
- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు

సూర్య-గోదావరిఖని:

ఈనెల 13న జరగబోయే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు శనివారం ఇక్కడ కమిషనరేట్ కార్యాలయంలో రెండు జిల్లాలకు చెందిన మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక వర్క్ షాప్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ఎలాంటి వస్తువులను సరఫరా చేయకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగేందుకు తమ పోలీసు యంత్రాంగం సిద్ధం గా ఉందని, ఎన్నికల నిర్వాహణకు సంబంధించి, (మిగతా 2లో)



# మూగబోయిన మైకులు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో ప్రచారానికి తెర పడింది. దీనితో ప్రధాన పార్టీలు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మొట్టమొదటి అస్త్రంగా మధ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా గ్రామాల్లో నిలువ చేసినట్లు తెలిసింది. డబ్బులు పంచడానికి కూడా కొందరు అభ్యర్థులు సిద్ధపడినట్టు సమాచారం. గడచిన నెల రోజుల నుండి నాయకులు వివిధ కుల సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేశారు. వివిధ వ్యాపార వాణిజ్య సంఘాలను గ్రూపులుగా విభజించి ప్రత్యేకంగా విందులు ఏర్పాటు కొనసాగుతుంది. ప్రజలతో ఎక్కువగా సంబంధాలు ఉండే బీడీ కమిషన్ ఏజెంట్లు, జీవిత బీమా ఏజెంట్లు,గ్రామీణ వైద్యులు, చేతివృత్తుల వారు, దినసరికూలీలు, ఆటో యూనియన్లు, కార్మిక సంఘాలు,ప్రైవేటు ఉద్యోగులు, చిరు వ్యాపారులు, కులసంఘాలు, వివిధ సంఘాల సభ్యులను ప్రసన్నం చేసుకోవడం కోసం ఆయా పార్టీల అభ్యర్థుల మద్దతుదారులు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. మిగిలి ఉన్న ఒకరోజు విలువైన సమయాన్ని వినియోగించుకోవాలని చూస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో మద్యం నిలువలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. తమకు అంతగా అనుకూలంగా లేని ప్రాంతాలను సెలెక్ట్ చేసుకుని గ్రామాల్లో ముఖ్యనాయకులు అక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి విందులు ఏర్పాట్లు, మద్యం పంపిణీ, డబ్బుల పంపిణీకి కూడా రంగం సిద్ధంచేసుకున్నట్లు సమాచారం. అభ్యర్థులు తమ బల బలాలు బేరీజు వేసుకుని తమకు అనుకూలంగా లేని గ్రామాలపై ప్రత్యేకదృష్టి సారించారు. అక్కడి ఓటర్లను ఎలాగైనా బుజ్జగించడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే అభ్యర్థుల ప్రలోబాలకు ఎంత మేరకు ఫలితం ఉంటుందో జూన్ 4 ఎన్నికల ఫలితాలు విడుదల అయ్యేవరకు వేచి చూడాల్సి ఉంది.

# పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

(మొదటి పేజీ తరువాయి)

కల్పిస్తున్నామని తెలిపారు. 17 లక్షల 97 వేల మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషుల కంటే మహిళలు 40,000 మంది అధికంగా ఉన్నారని వివరించారు. 42 వేల మంది దివ్యాంగులు ఉన్నారని, వయోవృద్ధులు 13200 మంది ఉన్నారని, వీరి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక వీల్ చైర్, వయోవృద్ధులు దివ్యాంగులను తీసుకెళ్లేందుకు ఒక ఆటోను అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు 10,200 మంది ఉండగా, ఇందులో 8,815 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 86.5% నమోదయిందని వివరించారు. ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ (ఈడీసీ) కింద నమోదు చేసుకున్న 6800 మంది ఉద్యోగులు పోలింగ్ రోజున ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు. ఎన్నికల్లో 28 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, నోటాతో కలుపుకొని ఒకటి ఎక్స్ట్రా ఉంటుందని, ఈ మేరకు ఒక్కొక్క పోలింగ్ స్టేషన్ లో రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎక్కడ ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా 21 ఎఫ్ ఎస్ టి, 14 ఎస్ఎస్టి టీంలను ఏర్పాటు చేశామని చెప్పారు. సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకు 200 ఫిర్యాదులు వచ్చాయని, 144 ఫిర్యాదులను పరిష్కరించామని పేర్కొన్నారు. మొత్తం 215 రూట్లలో 216 మంది సెక్టార్ ఆఫీసర్లను నియమించామని, ఈవీఎంలను తీసుకెళ్లే వెహికల్స్ కు జిపిఎస్ అనుసంధానం ఉంటుందని తెలిపారు. ఇతర జిల్లాల వారు శనివారం సాయంత్రం 6 గంటల తర్వాత పార్లమెంటు పరిధిలో ఉండరాదని స్పష్టం చేశారు. పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో కోడ్ ఉల్లంఘన పై 16 కేసులు నమోదు చేశామని వివరించారు. దాదాపు 8 కోట్ల 87 లక్షల నగదును పట్టుకున్నామని, రెండు కోట్ల 11 లక్షల మద్యం, నాలుగు కోట్ల 87 లక్షల గంజాయిని సీజ్ చేశామని పేర్కొన్నారు. ఇంటింటికి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశామని, దాదాపు 97 శాతం ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. పోలింగ్ స్టేషన్లల్లో ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ప్రత్యేక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. కూలర్లు, షామియానా, త్రాగునీరు మెడికల్ టీము ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఓటర్లు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక క్యూ లైన్ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ప్రచారం, సభలు, సమావేశాలు నిషేధమని స్పష్టం చేశారు. ఐదుగురికి మించకుండా ఇంటింటికి ప్రచారం చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. మద్యం షాపులు మూసివేయాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లు 12 రకాల ధ్రువీకరణ పత్రాల తో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహిస్తామని, దీనికి ప్రజలంతా సహకరించాలని కోరారు. 13వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. 288 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పార్లమెంట్ పరిధిలో పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే ఎన్నికల విధుల నిర్వహణపై శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఐదు మోడల్ పోలింగ్ స్టేషన్ల ను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. 76% పోలింగ్ స్టేషన్లల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పార్లమెంట్ పరిధిలో 5500 బ్యాలెట్ యూనిట్స్, 2743 కంట్రోల్ యూనిట్స్, 3077 వివి ప్యాట్స్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మొత్తానికి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ కరీంనగర్, చొప్పదండికి సంబంధించి కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో ఉంటుందని, మానకొండూరుకు సంబంధించి కరీంనగర్ లోని పాలిటెక్నిక్ కళాశాలలో ఉంటుందని తెలిపారు. మిగిలిన నియోజకవర్గాలకు సంబంధించి ఆయాచోట్లనే ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ ఉంటుందని చెప్పారు.

## పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశాం..

**- 2500 మంది పోలీస్ సిబ్బంది వినియోగం**

**- సీపీ అభిషేక్ మోహంతి**

పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ అభిషేక్ మోహంతి పేర్కొన్నారు పోలీస్ శాఖ తరపున చేపట్టిన ఏర్పాట్లపై వివరాలు వెల్లడించారు. ఎన్నికల బందోబస్తుకు 2500 మంది పోలీసులను వినియోగిస్తున్నామని చెప్పారు. 54 స్పెషల్ క్రిటికల్ పోలింగ్ స్టేషన్లకు పారా మిలటరీ సిబ్బందిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 1106 పోలింగ్ స్టేషన్లల్లో 106 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్పెషల్ ఫోర్సు, స్ట్రైకింగ్ ఫోర్సును సీఐ, డీఎస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఆదివారం నుంచి సోమవారం రాత్రి ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్ లకు చేరేవరకు పోలీస్ శాఖ తరపున పకడ్బందీ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించామని స్పష్టం చేశారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు తమ శాఖ తరపున అప్రమత్తంగా ఉంటామని, ఎక్కడ ఏ ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను భద్రత మధ్య స్ట్రాంగ్ రూములకు తరలిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్ కుమార్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్, ఏపీఆర్ఓ వీరాంజనేయులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు పుప్పాల నాగరాజు

**సూర్య కోరుట్ల**

కోరుట్ల పట్టణానికి చెందిన కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనను పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు గడ్డమీది పవన్, ఆడెపు మధు, అన్వర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.





## సజావుగా ఎన్నికల నిర్వహణ..

**- పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నాం..**

**- పోలింగ్ అధికారుల థర్డ్ రాండమైజేషన్ పూర్తి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**- ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా పర్యవేక్షణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మే 13న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్ మినహా మిగతా ఆరు నియోజకవర్గాల వారీగా పోలింగ్ అధికారుల థర్డ్ రాండమైజేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా పర్యవేక్షించారు. రాండమైజేషన్ ప్రక్రియ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్, సిరిసిల్ల, వేములవాడ నియోజక వర్గాల వారీగా పీవోలు, ఏపీవోలు, ఓపీఓలను పోలింగ్ స్టేషన్లకు కేటాయించామని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి 395 పోలింగ్ స్టేషన్లకు 1804 మంది, చొప్పదండిలో 327 పోలింగ్ స్టేషన్లకు 1528 మంది, మానకొండూర్ లో 316 పోలింగ్ స్టేషన్లకు 1472 మంది, హుజురాబాద్ లో 305 పోలింగ్ స్టేషన్లకు 1404 మంది పీఓలు, ఏపీవోలు, ఓపివోలను అలాట్ చేశామని తెలిపారు. అలాగే సిరిసిల్లలో 287 పోలింగ్ స్టేషన్లకు 1376 మంది, వేములవాడ నియోజకవర్గానికి సంబంధించి 260 పోలింగ్ స్టేషన్లకు 1232 మంది పీవోలు, ఏపీవోలు, ఓపీఓలను కేటాయించామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తం ఆరు నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 8816 మంది పీఓలు ఏపీవోలు, ఓపీవోలు విధులు నిర్వర్తించనున్నారని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, సిపిఓ కొమురయ్య, కలెక్టరేట్ ఏవో సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞాన సరస్వతి ఆలయంలో నర్మద పుష్కర జలాలతో అభిషేకం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో మధ్యప్రదేశ్ లోని ఏక లింగేశ్వర ఆలయం సమీపంలోని నర్మదా పుష్కర నది జలాలను తీసుకొని వచ్చి జ్ఞాన సరస్వతి మాతకు వేద పండితులు అభిషేకాలను నిర్వహించారు. భక్తులు అమ్మవారి అభిషేకంలో పాలుపంచుకొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవీన్ కుమార్లు జ్యోతిర్లింగాలను దర్శనం చేసుకుని పవిత్రమైన నర్మదా పుష్కర నది జలాలను తీసుకొని వచ్చి అమ్మవారి కి అభిషేకాలను నిర్వహించారు. పలువురుభక్తులు అమ్మవారి అభిషేకాలలో పాలుపంచుకొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అతి ప్రాచీనమైన ప్రశస్థి కలిగిన శివకేశవ ఆలయంలో కూడా నర్మదా పుష్కర నది జలాలతో శివలింగానికి అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జనగామ రాఘవాచార్యులు శ్రీ భాష్యం నవీన్ కుమార్లు అభిషేకాలను నిర్వహించారు. అనంతరం జ్ఞాన సరస్వతి ఆలయంలో అభిషేకం నిర్వహించిన పవిత్రమైన పుష్కర నది జలాలను భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు అందజేసి ఆశీర్వచనాలను అందజేశారు.

# స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ముదిరాజ్ జాతికి అన్యాయం చేయద్దు..

### - ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం ముదిరాజ్ , పోలు లక్ష్మణ్ ముదిరాజ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ముదిరాజ్ జాతికి అన్యాయం చేయొద్దని, దశాబ్ద కాలాలు దేశాన్ని రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ముదిరాజులకు చేసిన మేలేంటో గ్రహించాలని, ముదిరాజులను రాజకీయాల కోసం వాడుకుంటున్న పార్టీలకు జరగబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం ముదిరాజ్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు పోలు లక్ష్మణ్ ముదిరాజ్ అన్నారు. శనివారం కరీంనగర్ లో ముదిరాజ్ మహాసభ ప్రతినిధుల తో కలిసి గుర్రాల మల్లేశం, పోలు లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో వెనుక బడిన తరగతుల జాబితాలో సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం 14.2 శాతంతో దాదాపు 55 లక్షల జనాభాను ముదిరాజులు కలిగి ఉన్నారని తెలిపారు. మెజారిటీ ముదిరాజు



ప్రజలను లోగోడ కాంగ్రెస్ బిఆర్ఎస్ ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నారే తప్ప , ముదిరాజులకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. 60 ఏళ్లు దేశాన్ని, రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్, గత పదేళ్లు రాష్ట్రాల్ని ఏలిన కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేసిందో ముదిరాజ్ సమాజం గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావుకు ముదిరాజ్ సమస్యల పట్ల ఏమి అవగాహన ఉంది..? ముదిరాజుల కోసం ఆయన ఎప్పుడైనా కొట్లాడాడ మాట్లాడాడ , అండగా నిలిచిందేప్పుడో చెప్పాలన్నారు. ముదిరాజుల వర్గాల జాతికి కరీంనగర్ లో అండగానిలిచిన వ్యక్తి బండి సంజయ్ కుమార్ అని చెప్పారు. గతంలో కరీంనగర్ లోని ఫిష్ మార్కెట్ విషయంలో కొట్లాడి ముదిరాజ్ ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు బండి సంజయ్ అన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా ముదిరాజుల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. గత పది ఏళ్ల బిజెపి పాలనలో రాష్ట్రంలోని మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమం కోసం అదే చర్యలు అనేక చర్యలు చేపట్టిందన్నారు. ఇట్టి సమావేశంలో ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు, కరీంనగర్ నగరంలోని వివిధ ప్రాంతాల అధ్యక్షులు కోలకాని నరసయ్య , భాష వేణి భాను ప్రకాష్, నెల్లి శ్రీనివాస్, బడానినరేందర్, అరిగెల రాజయ్య, కంకటి రాజారాం, చొప్పరి అంజయ్య, కుంభం మల్లయ్య, మ్యా కల తిరుపతి, తిప్పరి వేణి లక్ష్మణ్, జరిగే లతిరుపతి, పందుగ బాలు , మండల కనకయ్య, కీర్తి లక్ష్మణ్, బోయిని సంతోష్, జెట్టి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## శాతవాహన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18,19వ డివిజన్ లో గల శాతవాహన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు శుక్రవారం నూతన కార్యవర్గ ఎన్నిక సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సభ్యుల సమక్షంలో 2024-25, 2025-26 సం.గాను సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రెసిడెంట్ గా చిలుపూరి రాములు, జనరల్ సెక్రెటరీ గా కోమటిరెడ్డి తిరుపతిరెడ్డి, క్యాషియర్ గా వెంకట్ సాయి రెడ్డి,వైస్ ప్రెసిడెంట్స్ గా పూరంశెట్టి రామేశ్వరరావు, మానువాడ శంకర్, నన్వాల గిరిధర్ రావు,జాయింట్ జనరల్ సెక్రటరీస్ గా సింగిరెడ్డి రాజిరెడ్డి,గంగాధర్, కార్యవర్గ సభ్యులుగా టి. సంపత్, మం.ప్రవీణ్, రమేష్ రెడ్డి, విద్యాసాగర్, గడ్డం వెంకటేష్,ఏ అజయ్ కుమార్,సలహాదారులుగా పోషమల్లు యాదవ్, మదన్ మోహన్ కస్తూరి,ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంగాడి ప్రకాష్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది.

## వేములవాడ పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి ఎన్నికల కోడ్ ఉల్లంఘించాడని ఎన్నికల అధికారికి ఫిర్యాదు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటించిన సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఆ సమయంలో అతని చొక్కా జేబుకు బిజెపి పార్టీ ఎన్నికల గుర్తును పెట్టుకుని వేములవాడ అలయంలో దైవం దర్శనం చేసుకున్నారు. ఇది పూర్తిగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిం చడమే అవుతుంది. కావున ఎన్నికలలో విధులు పర్యవేక్షణ చేస్తున్న అధికా రులు వెంటనే నరేంద్ర మోడీ మీద ఎన్నికల నియమనిబంధనలని ఉలంఘి ంచిన కేసు నామోదు చెయ్యాలని మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా నాయకులు పెండ్యాల మహేష్, తూల భాస్కర్ రావు లు కరీంనగర్ లో ఎన్నికల అధికారిని కలిసి పిర్యాదు చేయడం జరిగింది.





## ఆర్ కృష్ణయ్య పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### -బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర కోఆర్డినేటర్ జక్కని సంజయ్ కుమార్

**సూర్య శంకరపట్నం**

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ జక్కని సంజయ్ కుమార్ అన్నారు. శనివారం శంకరపట్నం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, ఆర్ కృష్ణయ్య పై దాడి చేసిన దుండగులను ఇంకా శిక్షించక పోవడం శోచనీయమని, ఆయన అన్నారు.ప్రజలలో తిరుగుతే ప్రభుత్వాల కూసాలు కదులుతున్నాయని మీరు ఎన్ని దాడులు చేసిన ఆర్ కృష్ణయ్య,పోరాటం ఆగదని, గత 50 సంవత్సరాల కాలంలో అనేక పోరాటాలు చేసిన నేపథ్యం గల నాయకులని, వారి పోరాటాల ఫలితంగా బీసీ సమాజం, విద్యార్థి సమాజం, కార్మిక రంగం అనేక పతకలతో లబ్ధి పొందినారని వారంతా ఆయన వెంటే ఉన్నారని, అన్న పై దాడిని వారు జీర్ణించుకోలేక పోతున్నారని కానీ కృష్ణయ్య గారే వారిని శాంతింప జేస్తున్నారని, మరో మారు వారిపై ఇలాంటి చర్యలు పునరావృతం అయితే రాష్ట్రం మొత్తం ధర్నాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొంగొనీ అభిలాష్ గౌడ్, బహుజన నాయకులు దేవునూరి భాస్కర్, సమల హరీష్ పాల్గొన్నారు

## బీడీ టేకదార్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

**సూర్య వేములవాడ టౌన్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీడీ టేకదారులు 4000 మంది ఉపాధి పొందుతున్నారు కానీ వారి యొక్క సమస్యలు రాజకీయ పార్టీలు బీడీ టేకదారులను ప్రతి ఎలక్షన్ ముందు ఓట్లు దండుకోవడానికి వాడుకొని వారి సమస్యలు గాలికి వదిలేస్తున్నారని సంఘం నాయకులు కొక్కుల ప్రసాద్ మీడియా ప్రకటనలో కోరారు జిల్లాలో ఒక్కొక్క టేక దారు వద్ద 100 మంది బీడీ కార్మికులకు ఉపాధి కల్పిస్తారు ప్రభుత్వం ముందు ఎన్నోసార్లు సమస్యలు విన్నవించుకున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు మా యొక్క సమస్యలు( 1)ప్రతి టేకదారునికి ఆరోగ్య బీమా కార్డు 10 లక్షలు వర్తించేలా కార్డులు అందజేయాలి(2) ప్రతి టేకదారుడు యాక్సిడెంట్లో మరణించిన వారికి కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలి(3)ప్రస్తుత ఆసరా పింఛన్ అందరికీ వర్తింపజేయాలి ఇప్పుడు జిల్లాలో ఉన్న టేకదారులకు 50% మందికే వస్తుంది(4) ప్రతి బీడీ కార్మికురాలకు ఆసరా పింఛన్ అందించాలి 2014 కటాఫ్ డేటు సంబంధం లేకుండా 20 24 మార్చి వరకు ఉన్న పీఎఫ్ కార్మికులందరికీ ఆసర పింఛన్ ఇవ్వాలి బీడీ కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న ఆసరా పింఛన్ 2016 రూపాయలు నుండి 4016కు పెంచాలి ఇకనైనా ప్రభుత్వం మా యొక్క డిమాండ్ నెరవేర్చాలని కోరుతున్నాం ఉమ్మడి కరీంనగర్ జిల్లా టేకదారుల సంఘం నాయకులు కొక్కుల ప్రసాద్ కోరడం జరిగింది.

## ఈవీఎం పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం పంపిణీ కేంద్రాన్ని శనివారం ట్రాన్స్ కో ఎస్ఈ వి. గంగాధర్, డిఈ ఎస్. లక్ష్మా రెడ్డిలు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం డిస్ట్రిబ్యూటర్ సెంటర్ లో ఉన్న పరిస్థితులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ బూత్ లను సైతం పరిశీలించారు. పంపిణీ సమ యంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని విద్యానికేతన్ పాఠశాలలో 1990 - 91 సంవత్సరంలో చదివిన విద్యార్థులు శనివారం హుజురాబాద్ మధువని గార్డెన్ లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న సమయంలో జరిగిన సంఘటనలను, మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. తమకు బోధించిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తాము ఏ స్థాయిలో ఉన్నాము... ఒకరికొకరు వివరించి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ న్యాయవాది కంకణాల విజయరెడ్డి, నోటరీ, న్యాయవాది కంకణాల భగవాన్ రెడ్డి, మాధవరావు, ప్రసాద్, చంద్రసేన, రాంరెడ్డి, నారోత్తంరెడ్డి, సత్యనారాయణ, చిమ్ముల రాజే%శీ%దర్, మహేష్, నారాయణ, రమేష్, జాఫర్, సాహిదా సల్మా, అనిత, ఇందిరా, మనోజ, శ్రీను, నాగేందర్, ఉపేందర్, అలిమ్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

### - ఆర్ ఆర్ ఆర్ విభాగ్ ప్రచారక్ భానుచందర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థినీ విద్యార్థులు బాల్యం నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ జి అన్నారు.మాధవ సేవా సమితి కరీంనగర్ ఆద్వర్యంలో గత పది రోజులు గా పట్టణంలోని బాల బాలికలకు దేశభక్తి, సాంస్కృతిక విలువలు,వేద



గణితం, కోలాటం ,దేశభక్తుల చరిత్ర అంశాలపై వేసవి శిక్షణ శిబిరం స్థానిక కేశవ నిలయంలో నిర్వహించారు... ఈ రోజు ముగింపు సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన భానుచందర్ జి మాట్లాడుతూ జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ లక్ష్యం చేరేవరకు లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రమించవద్దన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఉన్నతమైనవని వాటిని సదా పాటించాలనీ, .జీవితంలో అనునిత్యం ఆచరణలో ఉంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాధవ సేవా సమితి అధ్యక్షులు హన్మ%శీ%తరావు , కార్యదర్శి గుర్రాల మహేశ్వర్ రెడ్డి , సమితి బాధ్యులు శ్రీ కామారపు ప్రసాద్ , నగునూరు చంద్రశేఖర్ బాల సంస్కార సాధన వర్గ నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ముగింపు సమావేశంలో పాల్గొన్నారు.

## ముందస్తు మదర్స్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్లో మదర్స్ డే ముందస్తు వేడుకల్లో భాగంగా భగత్నగర్లో మగువ కిట్టి ఆధ్వర్యంలో మదర్స్ డే కేక్ కటింగ్ చేసి వేడుకలు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిట్టి నిర్వాహకురాలు చకిలం స్వప్న, లావణ్య, శాలిని, శ్వేత, సంగీత, ప్రవళిక, సాహితీ ,లక్ష్మి ,ఉమా ,ఝాన్సీ ,రాణి, రాధా తదితరులు పాల్గొనడం జరిగింది.



# పోలింగ్‌కు సర్వం సిద్ధం...

**- ఓటు హక్కు వినియోగించుకోనున్న - 15 లక్షల 96 వేల మంది ఓటర్లు..**



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నాల్గవ విడతలో పెద్దపల్లి లోక్ సభ స్థానానికి పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి మే 13న పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, మంథని, మంచిర్యాల , బెల్లంపల్లి, చెన్నూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నదని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో మొత్తం 15 లక్షల 96 వేల 430 మంది ఓటర్లు, 1462 మంది సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో అత్యవసర సర్వీసుల కింద 1557 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఓటర్లందరికి ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 139 లోకేషన్ లలో 221 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను, 38 వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, ఇక్కడ ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 497 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్,131 పోలింగ్ కేంద్రాలలో సిసి కేమేరాలు ఏర్పాటు చేశామని అన్నారు. మే 13న జరుగనున్న పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు.



## మదర్ థెరిస్సా లో "టెక్ టాంగో థీ స్పిరిట్" మహెూత్సవం...

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మథర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో " టెక్ టాంగో థీ స్పిరిట్ ఆఫ్ ఇంజనీరింగ్" ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ నవత జ్యోతిప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబర్చి వివిధ మల్టీ నేషనల్ కంపెనీలలో ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా లో మొట్ట మొదటి సారిగా నూతన కోర్సు లు ప్రవేశ పెట్టి మరూముళ్ళ ప్రాంతా విద్యార్థుల కొరకు కళాశాల యాజమాన్యం చాలా కృషి చేసిందని అన్నారు. దీనివలన విద్యార్థులు వివిధ నైపుణ్యాలు కలిగి ఉన్నత స్థాయిలో ఉండడం అభినందనీయమన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి బూర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యతులో అవకాశ లకు అనుగుణంగా నైపుణ్యం పెంపొందిచుకోవలని, జీవితంలో స్థిరపడా లంటే ఒకే లక్ష్యం తో ముందుకు వెళ్లాలని అన్నారు. తల్లీ తండ్రులను గౌరవిస్తూ ఉపాధ్యాయల యొక్క సూచనలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి బుర్ల శ్రీనివాస్, ఏఓ పవన్ , సిఎస్సి డిపార్ట్మెంట్ రమేష్, పద్మ, వంశీ, షబానా బేగం, శ్రీధర్, శశికాంత్, సవిత, రేణుక, కిశోర్, హిమబిందు, స్వాతి, రాకేష్, నవ్య, ఫాతిమా, బూమ్లింగం, తిరుమల, చంద్రమౌళి,భువన మరియు వివిధ విభాగ అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు....

**- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మే 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మే 13న సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, వాణిజ్య సంస్థలు, దుకాణం, వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని, ఈ సందర్భంగా అందరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.



## పదిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినికి ఘన సన్మానం

**- ఉన్నత చదువులు చదవాలని సూచించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**

**సూర్య మంథని**

ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సూరయ్య పల్లె గ్రామానికి చెందిన విద్యార్థిని హర్షిత ను జడ్పీ చైర్మన్ పుట్ట మధు అభినందించారు. మంథని మండలం సూరయ్య పల్లె గ్రామానికి చెందిన గంప స్వప్న - రవి దంపతుల కుమార్తె విద్యార్థిని హర్షిత పదవ తరగతి పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన హర్షితను పుట్ట మధు శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, వేల్పుల గట్టయ్య, ఎక్కేటి అనంతరెడ్డి, పెగడ శ్రీనివాస్, తో పలువురు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఫార్మసీ ప్రవేశ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ లోని జేఎన్టీయూ కళాశాలలో గత ఐదు రోజులుగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ (ఇఏపి సెట్) ప్రవేశ పరీక్ష శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం 95 మంది విద్యార్థులకు గాను 94 మంది హాజరైనారు. మూడు రోజుల పాటు జరిగిన ఇంజనీరింగ్ విభాగంలో 540 మందికి గాను 89 శాతంతో 483 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్టు ప్రిన్స్ పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 285 మందికి గాను 98 శాతం తో 275 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. ఐదు రోజుల పాటు రామగిరి పోలీసులు బందోబస్తు నిర్వహించడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు.





## పేపర్ బాయ్ నుండి పేపర్ ఎడిటర్ గా ఎదగడం యువతకు స్ఫూర్తిదాయకం...

**- సత్యాన్ని ప్రచురించే పత్రికలు అవసరం**

**- "దేశ స్వేచ్ఛ పత్రిక ఆవిష్కరణలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మొదట పేపర్ బాయ్ పని చేసి పేపర్ ఎడిటర్ గా ఎదగడం యువతకు స్ఫూర్తిదాయకమని, సత్యాన్ని ప్రచురించే పత్రికలు నేటి సమాజంలో అవసరమని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. ఎమ్మెల్యే దేశ స్వేచ్ఛ పత్రిక ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. మండలంలోని హనుమంతునిపేట గ్రామానికి చెందిన పల్లె శాంతిరాజు గతం లో ఈనాడు దిన పత్రికలో జర్నలిస్ట్ పని చేసి ఇప్పుడు తానే "దేశ స్వేచ్ఛ " సామాజిక పక్ష పత్రికను స్థాపించి, సంపాదకునిగా ఎదగడం అభినందనియమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంట సత్యనారాయణ, క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.



## క్రికెట్ క్రీడాకారులను అభినందించిన హెచ్ సి ఏ అధ్యక్షుడు

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లాకు సంబంధించిన సమ్మర్ కోచింగ్ క్రీడాకారులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు హర్షణపల్లి జగన్ మోహన్ రావు అభినందించారు. ఏప్రిల్-20 నుంచి మే-20 వరకు పెద్దపల్లి జిల్లా కి సంబంధించి సమ్మర్ కోచింగ్ క్యాంపు గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన విషయం విదితమే. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభ ను వెలికి తీయడానికి ఈ క్యాంపులు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగమ రావు, క్యాంప్ ఇంచార్జి డి.కిరణ్ కుమార్ యాదవ్, కోచ్ ఏం. సురేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డుల ద్వారా ఓటు వేయవచ్చు...

**- పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమీషన్ కల్పించిందని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళ్లు ఆధార్ కార్డు, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎ. జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పి.ఆర్. కింద ఆర్.జి.ఐ. జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పి.ఎస్. యు.లు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యు.డి ఐ.డి.) లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. అర్హులైన ఓటర్ లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు మే 13న సమయం కేటాయించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఎన్నికల ప్రచారానికి తెరపడింది

## - షురూ కానున్న ప్రలోభాల పర్వం??

**సూర్య జూలపల్లి**



మండల వ్యాప్తంగా నెల రోజులుగా జరిగిన రాజకీయ పార్టీల ప్రచారానికి తెరపడింది. శనివారం ప్రచారం చివరిరోజు కావడంతో మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు పోటా పోటీగా బైక్ ర్యాలీతో జెండాలు పట్టుకుని మండలంలోని పలు గ్రామాల్లో తమ పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతోనే ముందస్తుగా మూడు పార్టీలు అభ్యర్థులను ప్రకటి ంచాయి. ప్రచారం కూడా ముందస్తుగానే మొద లైంది.ఆత్మీయ సమ్మేళనాలు, కార్యకర్తలతో కీలక సమావేశాలు నిర్వహిస్తూ పార్లమెంటు ఎన్నికల ప్రచారానికి ప్రధాన పార్టీలు శ్రీకారం చుట్టాయి. ఈసారి లోకసభ ఎన్నికలను ప్రధాన పార్టీలు కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని గెలవాలని మూడు పార్టీలు సవాల్ గా తీసు కున్నాయి. తగ్గట్టుగానే కసరత్తులు మొదలు ెట్టాయి. ఎక్కడ తగ్గకుండా మద్దతు కోసం సర్వ విధాల ప్రయత్నాలు చేశాయి .ప్రధానంగా కాంగ్రెస్, పార్టీ వలసలను ప్రోత్సహించింది. బిఆర్ ఎస్ ను టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేరికల పై దృష్టి పెట్టి బిఆర్ఎస్ నుంచి కీలక నేతలతో పాటుగా కిందిస్థాయి సర్పంచ్, ఎంపీటీసీ వరకు కూడ వదిలి పెట్టకుండా పార్టీలో చేర్చు కున్నారు. ఎక్కువ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జరిగాయి. ఒకవైపు పార్టీలో చేరికలతో పాటు గ్రామస్థాయి నుంచి ప్రచారాలను నిర్వహి స్తూ కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి స్పీడును పెంచి ంది.బిజెపి, బిఆర్ఎస్ కూడా ప్లాన్ ప్రకారం ప్రచారాన్ని ముమ్మరం చేసింది. బిఆర్ఎస్ పార్టీ నుంచి వలసలు పోతున్నప్పటికీ ఎక్కడ డీలాపడకుండ పార్టీ శ్రేణులను ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ బిజెపికి తగ్గకుండ బిఆర్ఎస్ ప్రచారాన్ని కొనసాగించింది. దీంతో మూడు పార్టీల మధ్య ప్రచారం నువ్వా నేనా అన్నట్లుగా సాగింది. వరుసగా సభలు, కార్నర్ సమావేశాలు, రోడ్డు షోలతో ఓటర్లను ఆకట్టుకునేందుకు మూడు పార్టీలు పట్టు సడలకుండా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశాయి. జోరుగా నెల రోజులపాటు సాగిన ప్రచార హోరు శనివారం సాయంత్రంతో ముగి సింది. అనంతరం ఎలాంటి వాహనాలతో,ఇతర మైకులతో, పార్టీ జెండాలతో ప్రచారం నిర్వహించడం నిషేధం కావడంతో అంతర్గతంగా ఇంటింటికి ప్రచారాలు చేయడం మూడు పార్టీలు మొదలుపెట్టాయి.ఇప్పటికే పార్టీలు ఇంటింటి ప్రచారాలను చేస్తూ బ్యాలెట్ నమూనా పత్రాలను అందించి ఓట్లను అభ్యర్థించారు.చివరి అంకం చేరడంతో గ్రామస్థాయి నుంచి గ్రూపులుగా బూత్ కమిటీలు తీవ్రస్థాయిలో ప్రచారం చేయడానికి గ్రూపులుగా విడిపోయి తమ అభ్యర్థికి ఓటు వేయాలని ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్నారు. గ్రామాల్లో ఫోన్ ద్వారా కీలకమైన వ్యక్తులతో మాట్లాడడం, అంతర్గతంగా సమావేశాలను చర్చలను చేయడానికి అభ్యర్థులు రంగం సిద్ధం చేసుకున్నారు. మండలంలో మొత్తం21964 మంది ఓటర్లు ఉండగా పురుషులు10847, మహిళలు 11117లు ఉండగా 24 పోలింగ్ కేంద్రాలు ఉన్నవి.సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు పోలింగ్ కొనసాగుతుంది. ఎన్నికల ప్రచార సమయం ముగియడంతో ఎన్నికల్లో మద్యంతో పాటు డబ్బులను పంచే అవకాశం ఉన్నందున పోలీస్ శాఖ వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.చూడాలి మరి మండలంలో ప్రజలు ఏ పార్టీ అభ్యర్థికి పట్టం కడతారో..

## ముగిసిన ఎన్నికల ప్రచారం

**సూర్య - మానకొండూర్ :**

లోక్?సభ ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రం 6 గంటలకు తెరపడింది. అప్పటి నుండి నిషేధం అమలులోకి వచ్చిందని, ఎన్నికలు ముగిసే వరకు మండలంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని మానకొండూర్ సీ.ఐ మదాసు రాజ్ కుమార్ తెలిపారు. ఎన్నికలు ముగిసే వరకు ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని, ఐదుగురికి మించి ఒకే చోట గుమికూడరాదన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ దృష్ట్యా స్థానికేతరులు ఎవరు కూడా మండలంలో ఉండకూడదని స్పష్టం చేశారు. కళ్యాణ మండపాలలో, తనిఖీ లు చేపట్టనున్నట్లు తెలిపారు.సాయంత్రం 6 గంటల నుండి ఎలాంటి అభ్యంతకరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ల పై ఎన్నికల సంఘం నిషేధం విధించిందని తెలిపారు. అదేవిధంగా ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని, ఫలానా అభ్యర్థి గెలవబోతున్నారని కూడా ప్రసారం చేయరాదని సీఐ తెలిపారు. అసత్య వార్తలు ఎన్నికల సరళిని ప్రభావితం చేసే అవకాశమున్నందున మీడియా ఒకటికి రెండు మార్లు ఆ వార్తను రూఢీ చేసుకోవాలని కోరారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, జర్నలిస్ట్ కండక్ట్ నార్మ్స్ 2022, ఎన్బీఎస్ఏ జారీచేసిన మార్గదర్శకాలను, వాలంటరీ కోడ్ ఆఫ్ ఎథిక్స్ ననుసరించి మీడియా తమ వార్తలను ప్రసారం చేయాలని విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ఎన్నికలు ముగిసే వరకు మండలంలో మద్యం షాపులను మూసివేయించి, డ్రై డేగా ప్రకటించినట్లు సీఐ స్పష్టం చేశారు...–





## ఎన్నికలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**

**- స్పెషల్ యాక్షన్ టీం లకు బ్రీఫింగ్ నిర్వహణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కమీషనరేట్ వ్యాప్తంగా లోకసభ ఎన్నికలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ అన్నారు. కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫెరెన్స్ హాలు నందు ఎన్నికలకు కేటాయించబడిన స్పెషల్ యాక్షన్ టీమ్ అధికారులుతో శనివారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రం లో మే 13 వ తేదీన నిర్వహించబోయే లోకసభ ఎన్నికలకు పూర్తి స్థాయిలో పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలను క్లస్టర్ లుగా విభజించుకుని ప్రతీ క్లస్టర్ కు స్పెషల్ యాక్షన్ టీం లను కేటాయించామన్నారు. అన్నీ పోలింగ్ లొకేషన్లకు రూట్ ఆఫీసర్స్ తో పాటు స్ట్రైకింగ్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను కేటాయించామన్నారు. సున్నితమైన మరియు సమస్యాత్మక ప్రాంతాల్లో స్థానిక పోలీసులతో పాటు , కేంద్ర పారా మిలిటరీ బలగాలను కేటాయించామని ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సాట్ టీమ్స్ స్పందించి వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ప్రశాంత వాతావరణం లో ముగిసేలా చర్యలు చేపట్టాలన్నారు.

## ఒంటరితనం భరించలేక ఉరేసుకుని వృద్ధురాలు మృతి.

**-బావుసాయిపేటలో ఘటన**

**సూర్య కోనరావుపేట**

వృద్ధాప్యంలో కొడుకు తన బాగోగులు చూసుకోకపోవడంతో ఒంటరితనం భరించలేక మనస్థాపంతో ఓ వృద్ధురాలు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో శనివారం జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన వంగల మనెమ్మ(70) కుమారుడు వెంకటేష్,కూతురు భూలక్ష్మీ ఉన్నారు. మణెమ్మ కుమారుడు వెంకటేష్ ఫ్యామిలీతో కలిసి వేములవాడలో నివాసం ఉంటున్నాడు. వెంకటేష్ తన తల్లి మణెమ్మను 3 రోజుల క్రితం బావుసాయిపేటలోని ఇంటి వద్ద ఉంచి వెళ్లడంతో మణెమ్మ ఒంటరి తనం భరించలేక కుమారుడు పట్టించుకోవడం లేదని తీవ్ర మనస్తాపం చెంది ఇంట్లో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు,పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలాన్ని పరిశీలించి పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా హాస్పటల్ కు తరలించారు. మృతురాలి కూతురు భూలక్ష్మీ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## ఎన్నికల ప్రక్రియపై డాక్యుమెంటేషన్ పకడ్బందీగా రూపొందించాలి..

**- మంచి మోడల్ పోలింగ్ స్టేషన్ల ఫోటోలను పంపించాలి..**

**- ఎన్నికల సంఘం సంయుక్త సీఈవో సర్ఫరాజు అహ్మద్**

**- ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్లమెంటు ఎన్నికల ప్రక్రియపై పకడ్బందీగా డాక్యుమెంటేషన్ ను రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం సంయుక్త కార్యనిర్వహణాధికారి సర్ఫరాజు అహ్మద్ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ లోని సీఈఓ కార్యాలయం నుంచి ఆయన అన్ని జిల్లాల స్వీప్ నోడల్ ఆఫీసర్లు, డిపిఆర్ఓ లతో ఎన్నికల ప్రక్రియ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సర్ఫ రాజు అహ్మద్ తో పాటు రాష్ట్ర స్వీప్ నోడల్ ఆఫీసర్ భవానీ శంకర్, ఎన్నికల సంఘం డిప్యూటీ సీఈవో హరి సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్ఫరాజు అహ్మద్ మాట్లాడుతూ మే 12 , 13 వ తేదీల్లో జరగనున్న ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని ఫోటోలు, వీడియోలు తీయించాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ, మోడల్ పోలింగ్ స్టేషన్ల నిర్వహణ, ట్రాన్స్ జెండర్లు, వయోవృద్ధులు, దివ్యాంగులు ఓటు వేస్తున్న దృశ్యాలు, పోలింగ్ స్టేషన్లో కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వీటిలో అత్యుత్తమైన వాటిని ఎంపిక చేసి మంచి ఫోటోలు, వీడియోలు తీసి ఎన్నికల సంఘానికి పంపించాలని పేర్కొన్నారు. అధికారులంతా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు వేసేలా చూడాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ రామాచారి, మెప్మా పిడి రవీందర్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సెక్టార్ ఆఫీసర్లు నిబంధనలు పాటించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సెక్టార్ ఆఫీసర్లు నిబంధనలు పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ ఆడిటోరియంలో చొప్పదండి నియోజకవర్గానికి సంబంధించిన సెక్టార్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పోలింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈవీఎంలను డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి జాగ్రత్తగా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడా ఏ చిన్న సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్ల ల్లో వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. సెక్టార్ అధికారులు నిర్లక్ష్యంగా ఉండకుండా పద్ధతివేతంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు నరేందర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు,

## ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ బెజ్జంకి రవీందర్-సులోచన దంపతుల పెళ్ళిరోజు వేడుకలు

**- కోవిడ్ సమయం నుండి నేటివరకూ డాక్టర్ బెజ్జంకి విశిష్ట సేవలు**

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత డాక్టర్ బెజ్జంకి రవీందర్– సులోచన దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను పురస్క రించుకొని ట్రస్ట్ అధ్వర్యంలో కేక్ కట్ చేయించి,శాలువాతో సత్కరించి,వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ఇలాంటి పెళ్ళి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించి, పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నార్థులకు,పేదలకు కేకుతో పాటు స్వీట్ల పంపిణీ,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్– సులోచన దంపతులు,బెజ్జంకి సాయి, పొలాస రాజేందర్, ప్రతాప నటరాజు,మహమ్మద్ అబ్దుల్ రఫీక్,పాత సంతోష్, పొలాస రాజేందర్,పసూల శ్రీనివాస్,కుత్తుమ్ శ్రీనివాస్, పాల్గొన్నారు.



## ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటిస్తూ

# శాంతియుత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

**సూర్య తంగళ్లపల్లి**



జిల్లెల్ల గ్రామాలలో ప్రజలకు ఈ నెల 13 వ తేదీన జరుగు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటిస్తూ శాంతి యుత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ. ఎన్నికల దృష్ట్యా క్రింద తెలిపిన నిబంధనలు తూచాతప్పకుండా పాటించండి అని ప్రజలకు తెలిపారు. 1.తేదీ 11-05-2024 సాయంత్రం 06 గంటల నుండి సోమవారం 13-05-2024 సాయంత్రం 06 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది కావున పోలింగ్ స్టేషన్ ల సమీపంలో ఎవరు కూడా గుంపులు గుంపులుగా ఉండకూడదు. 2.ఓటు హక్కు వినియోగించుకున్న వారు ఇంటికి వెళ్లకుండా పోలింగ్ స్టేషన్ల వద్ద తిరుగుతూ కనిపిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది. 3.పోలింగ్ స్టేషన్ల కి 100 మీటర్ల పరిధిలో ఎవరు కూడా గుమి కూడకూడదు. 4.పోలింగ్ స్టేషన్లలోకి ఎవరు కూడా మొబైల్ ఫోన్ తీసుకపోకూడదు. 5.అభ్యర్థులు 200 మీటర్ల వరకు మాత్రమే వాహనాలు తీసుకపోవచ్చు. 6.సోషల్ మీడియా వేదికగా విద్వేషాపూరిత ,రెచ్చగొట్టే సందేశాలు పంపుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు. 7.తేదీ 11-05-2024 రోజు సాయంత్రం నుండి సైలెంట్ పీరియడ్ మొదలవుతుంది కావున రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దు, ప్రదర్శించొద్దు. 8.పోలింగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్ల యాజమానులు బయటి వ్యక్తులను ఎవ్వరిని కూడా లోనికి అనుమతించకూడదు. 9.ఇతర ప్రాంతాల నుండి ప్రచారానికి వచ్చిన వారు ఎవరు కూడా జిల్లాలో ఉండకూడదు.తేది:11-05-2024 సాయంత్రం 6 గంటల నుండి తేది: 13-05-2024 సాయంత్రం 6 గంటల వరకు ప్రతీ ఒక్కరు తూచ తప్పకుండా ఎన్నికల నిబంధనలు పాటించాలి,నిబంధనలు ఉల్లగించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవసం జరుగుతుంది

## ఇంచార్జ్ ఎంఈఓ బన్నాజీ సస్పెండ్

**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ, ఇల్లంతకుంట మండలాల ఇన్చార్జి ఎంఈఓ భూక్య బన్నాజీనీ సస్పెండ్ చేస్తూ విద్యాశాఖ ఆర్జెడి ఉత్తర్వులు జారీ చేశారు..ఎన్నికల నియమాలకు విరుద్ధంగా వ్యవహరించినందున కొందరి ఫిర్యాదు మేరకు విచారణ అనంతరం సస్పెండ్ చేసిన రీజినల్ జాయింట్ డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ వరంగల్ కే. సత్యనారాయణ రెడ్డి..

## గడ్డివాములకు నిప్పంటించిన మహిళ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రానికి చెందిన కోన మల్లయ్య అనే రైతు గ్రామ శివారులోని తమ వ్యవసాయ పొలం వద్ద పశుగ్రాసం కొరకు గడ్డివాములను పెట్టుకొనగా చందర్తి మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన పోతరాజు భూమవ్వ అనే మహిళ శనివారం రోజున పట్టపగలు చుట్టుపక్కల ఎవరు లేని సమయాన గడ్డివాములకు నిప్పంటించి గడ్డివాముల దగ్గానికి పాల్పడింది రైతు వారి కుటుంబ సభ్యుల తెలిపిన కథనం ప్రకారం మల్లయ్య వ్యవసాయ పొలం పక్కనే భూమవ్వ పోలము ఉన్నదని మల్లయ్య పోలం నుండి కాలువ కొరకు ఎకరం భూమి పోగా నష్టపరిహారం కింద ప్రభుత్వము చెల్లించిందని కానీ ఆ డబ్బులు నాకు రావాలని నా భూమి పోయినదని గత రెండు సంవత్సరాల నుండి గొడవలకు దిగుతుందని తరచూ తమ పైకి బూతులతో దాడికి దిగుతుందని గత నాలుగు మాసాల క్రితం కరెంటు మోటార్ను సాటర్ను నడవకుండా చేసిందని పురాతనము నుండి ఉన్న తోవ్వకు కందకం తీసి అటు పోయే వారికి ఇబ్బందులకు గురి చేస్తుందని అదే కక్షలతోనే గడ్డి వాములను దగ్ధం పశువులను చంపాలని చూసిందని పశుగ్రాసాన్ని తమ పొలంలో సరిపోక ఇతర రైతుల నుండి 20వేల పశు గ్రాసాన్ని కొనుగోలు చేసినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళపై కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## సామాజికవేత్త డాక్టర్ కృష్ణవేణి-శ్రీనివాస్ దంపతులకు సత్కారం

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనార్థానికి విచ్చేసిన ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ కొత్త కృష్ణవేణి-శ్రీనివాస్ దంపతులకు దివ్యాంగుడు ఓదెల నరేష్ వారిపై ఉన్న అభిమానంతో రాజన్న పట్టు వస్త్రంతో ఘనంగా సన్మానించి,తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఓదెల నరేష్ మాట్లాడుతూ డాక్టర్ కొత్త కృష్ణవేణి-శ్రీనివాస్ దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని,వారి కుటుంబం పై వేములవాడ రాజన్న,భీమేశ్వర స్వామి,బద్ది పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు సదా ఉండాలని ఆకాంక్షించి,వారిపై వికలాంగుడు ఓదెల నరేష్ అభిమానాన్ని చాటుకున్నాడు.

## బీరప్ప మహంకాళి ఉత్సవాలు ఘనంగా ముగింపు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రంలో బీరప్ప మహంకాళి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. మొదటిరోజు పోచమ్మ బోనాలతో ఉత్సవాలు ప్రారంభం కాగా పాలాభిషేకం,గంగా బోనం, వీర గ్రంధాలు, బీరప్ప కామరతి కళ్యాణం, లగ్న బోనాలు, నాగెల్లి పట్నాలు అత్యంత వైభవంగా గ్రామంలో మహిళలు బోనాలు తీసి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం రోజు సాంబ బావలు బావ మరుదలకు విందు ఏర్పాటుచేసి కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలు విజయవంతంగా జరిగినందుకు ప్రతి ఒక్కరికి కురుమ యాదవ సంఘం సభ్యులు, ఉత్సవ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్విరామంగా గత 1110 రోజులుగా పేదలకు అన్నదాన సేవలు నిర్వహిస్తున్నమై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో దాతల సహకారంతో గత 1110 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం లక్ష్మీగణపతి కాంప్లెక్స్ ముందు, రాజన్న,భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్థులకు అన్నదాన సేవలు నిర్వహించడం జరిగిందని పేదలకు,అన్నార్థులకు, యాచకులకు నిత్యం నిర్వహించే అన్నదాన సేవా కార్యక్రమానికి విరాళాలు అందించే దాతలు ట్రస్టు గూగుల్ పే,ఫోన్ పే.నం. 89855 88060 కు అందిస్తే వారి కుటుంబ సభ్యుల పేర అన్నదానం నిర్వహించడం జరుగుతుందని,శనివారం అన్నదాతలుగా డాక్టర్ బెజ్జంకి రవీందర్-సులోచన దంపతులు,శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత- వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న-సంపత్ దంపతులు,నగుబోతు రవీందర్-జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ- సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్- సులోచన దంపతులు,బెజ్జంకి సాయి,మహమ్మద్ అబ్దుల్ రఫీక్,పొలాస రాజేందర్,పాత సంతోష్,ప్రతాప నటరాజు, పసూల శ్రీనివాస్,కుత్తుమ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికలకు పటిష్టమైన భద్రత

**-సీఐ వెంకటేశ్వర్లు**

**సూర్య రుద్రంగి**



పార్లమెంట్ ఎన్నికలు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేస్తున్నామని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలో కేంద్ర సాయుధ బలగాలతో గ్రామంలోని ప్రధాన రహదారుల వెంబడి పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారిగా నిఘా, పర్యవేక్షణ ఉంటుందన్నారు. గ్రామాల్లో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ముందస్తు చర్యలుతీసుకుంటున్నామన్నారు. గత ఎన్నికల్లో అల్లర్లు, గొడవలు జరిగిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గ్రామంలో ప్రశాంతంగాఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాని కోరారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బుపై ప్రత్యేక నిఘా ఉటుందన్నారు. ఓటర్లు నాయకుల ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, కేంద్ర సాయుధ బలగాల సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలి

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్ర తో పాటు నేరెళ్ల, జిల్లెలగ్రామాల్లో లోక్ సభ ఎన్నికల నేపత్యంలో ట్రైని ఐపీఎస్ రాహుల్ రెడ్డి, సిరిసిల్ల రూరల్ సీఐ సదన్ కుమార్,ఎస్సై సుధాకర్ ల ఆధ్వర్యంలో కేంద్ర సాయుద బలగాలు, పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరుగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనలకు తావు లేకుండా చేయడం లో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది అని అన్నారు. ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి లోక్ సభ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా పారదర్శంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అలాగే మండలంలోని ప్రతి ఎన్నికల కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎవరు కూడా గుంపులు గుంపులుగా ఉండవద్దని తెలిపారు. మండల ప్రజలు ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలని దీనిని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఎవరైనా అతిక్రమించినట్లయితే వారి పై కేసులో నమోదు చేసి బైండ్ ఓవర్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుదా బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డీలర్లు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

## - కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

**సూర్య జగిత్యాల**



వ్యవసాయ రైతుల డిమాండ్ మేరకు డీలర్లు విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు సకాలంలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం జగిత్యాలలోని ఐడివోసి సమావేశ మందిరంలో 2024 వానాకాలం సీజన్ లో విత్తనాలు,ఎరువుల డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వానా కాలం పంట సీజన్ లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సమయానికి అందుబాటులో ఉంచి అమ్మకాలు నిబంధనల మేరకు కొనసాగించాలని అన్నారు. డీలర్ల దుకాణాలలో ఆదికృత లైసెన్సులు లేకుండా వ్యాపారం కొన సాగించ రాదని, సమయానికి ముందే రెన్యువల్ చేయించాలని అన్నారు. ఈ పాస్ ద్వారానే అమ్మకాలు సాగించాలని అన్నారు. ఆన్లైన్, ఫిజికల్ స్టాక్ లలో వ్యత్యాసం ఉండకూడదని తెలిపారు. విత్త నాలు, ఎరువులు, క్రిమి సంహారక మందుల స్టాక్ బోర్డ్ లు విడి విడిగా ఏర్పాటుచేసి నమోదు చేయాలని అన్నారు. స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలని, స్టాక్ బోర్డ్ ను ఏ రోజు కారోజు క్రయ విక్రయాలు నమోదు చేయాలని తెలిపారు. స్టాక్ బుక్స్, బిల్ బుక్స్ సంభందిత వ్యవసాయాధికారి అధికారులచే ధృవీ కరించు కొవాలని తెలిపారు. విత్తనాలు, ఎరువులు రైతులకు విక్రయించే సమయంలో తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. ఆయా రసీదు పంట రకము, లాట్ నెంబర్, విత్తన పరీక్ష తేదీ, కాలం చెల్లిన తేది వంటి వివరాలను నమోదు చేయాలని అన్నారు. అలాగే రసీదు పైన రైతు పేరు, చిరునామ, సెల్ నెంబర్ తదితర వివరాలు రాయాలని అన్నారు. లూజ్ విత్తనాలు,ఎరువులు, కాలం చెల్లిన వాటిని అమ్మకూడదని, ఎం.ఆర్.పి. ధరకు మాత్రమే అమ్మాలనీ, ధరల పత్రికలో ప్రతీ రోజు ధరలను ప్రదర్శించాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు వారి పరిధిలోని డీలర్ల దుకాణాలను విధిగా తనిఖీలు చేయాలని, స్టాక్ లు పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 13 న జరుగనున్న లోకసభ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ, వారి కుటుంబ సభ్యులు ఓటు వేయాలని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతీ ఒక్కరు పాల్గొనాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి మాట్లాడుతూ, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు డిమాండ్ మేరకు అందుబాటులో ఉంచాలని, ఇందెంటు ప్రకారం సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.రా.బాబు, సహాయ సంచాలకులు కల్పన, మార్కెట్ అధికారి, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

## - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్య జగిత్యాల**




జిల్లాలో స్వేచ్ఛయుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా జిల్లాకు వచ్చిన పోలీస్ అధికారులు,సిబ్బందితో జిల్లా కేంద్రం లోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులకు వచ్చిన సెంట్రల్ ఆర్మ్డ్ ఫోర్స్, వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఎన్నికల విధులు ఏవిధంగా పకడ్బందీగా నిర్వహించాలి అని, సిబ్బంది చేయవలసిన, చేయకూడని విధుల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని ఎట్టి పరిస్థితులలోనూ వదిలి వెళ్లరాదన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా ఉండాలని, అనవసర విషయాలు చర్చించవద్దన్నారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో పోలింగ్ ప్రశాంత వాతావరణానికి భంగం కలిగే ఏ చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత ఉన్నతాధికారాలు ఆదేశాలు లేనిదే ఎవ్వరూ కూడా తమ విధులనుండి వెళ్లరాదన్నారు.ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగటానికి ఆస్కారం ఉన్న వెంటనే సంబంధిత యస్.హెచ్.ఒ. లకు, రూట్ మొబైలు అధికారికి సమాచారం అంధించాలన్నారు. ఎట్టి పరిస్తుతుల్లోనూ పోలింగ్ అధికారి అనుమతి లేనిది పోలింగ్ స్టేషన్ లోనికి వెళ్లారాదని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు వినోద్ కుమార్, భీం రావ్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డిఎస్పీలు రవీంద్ర కుమార్,రఘు చందర్, ఉమామహేశ్వర రావు,రంగా రెడ్డి, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, వేణుగోపాల్, ఆరిఫ్ అలీ ఖాన్ , రవి , రామ్ నరసింహారెడ్డి, సురేష్,నవీన్, ఆర్.ఐ లు వేణు ,రామకృష్ణ ,జానిమియా ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పూర్తి

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**05 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కమీషనరేట్ వ్యాప్తంగా 2500 పోలీస్ ఫోర్స్(2000 స్థానిక పోలీసులు , 400 కేంద్ర బలగాలు , 100 మంది తెలంగాణ స్పెషల్ పోలీసులను) వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ తెలిపారు.కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ఎన్నికలకు కేటాయించబడిన స్థానిక పోలీస్ అధికారులతో పాటు , కేంద్ర బలగాల అధికారులుతో శనివారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మే 13 వ తేదీన నిర్వహించబోయే లోకసభ ఎన్నికలకు పూర్తి స్థాయిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా సిబ్బంది కేటాయించామన్నారు. అన్నీ పోలింగ్ లొకేషన్ రూట్ ఆఫీసర్స్ తో పాటు స్ట్రైకింగ్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను కేటాయించామన్నారు. సున్నితమైన మరియు సమస్యాత్మక ప్రాంతాల్లో స్థానిక పోలీసులతో పాటు , కేంద్ర పారా మిలిటరీ బలగాలను కేటాయించామన్నారు. సమావేశానికి హాజరైన అధికారులందరికీ వారి వారి సిబ్బందికి కింది సూచనలను తెలియచేయాలన్నారు. ఎన్నికల రోజు ముందు నాడే అనగా ఆదివారం రోజున ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎన్నికల సామాగ్రిని, ఈవీఎంలను స్వీకరించిన తరువాత వాటికి భద్రతగా వారితో పాటు , కేటాయించబడిన పోలింగ్ లొకేషన్ , కేంద్రాన్ని తెలుసుకుని వారి వెంటే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నప్పటి నుండి ఎన్నికలు ముగిసే వరకు ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రాన్ని విడిచి వెళ్లరాదని సూచించారు. పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్ణయించబడినప్పటికీ పోలింగ్ రోజున ఉదయం 06 గంటలకే విధులకు హాజరై సంసిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ రోజున ఓటర్లను క్యూ పద్ధతిలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే మహిళలు , వృద్ధులతోపాటు అన్ని వర్గాల ప్రజలతో సత్ప్రవర్తనతో మెదలాలన్నారు. ఏదైనా పోలింగ్ కేంద్రం వద్ద శాంతి భద్రతల సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి వాటిని నివారించేందుకు రూట్ ఆఫీసర్ , స్ట్రైకింగ్ ఫోర్స్ , స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులను కేటాయించామని ఆయా అధికారుల ఫోన్ నంబర్లను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని , సమస్యలు తలెత్తితే వెంటనే వారికి తెలపాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేనిదే ఎట్టిపరిస్థితుల్లో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లరాదని, వారు పిలిస్తేనే వెళ్లాలని సూచించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుంటూ ఎన్నికలు ప్రశాంతగా ముగిసేలా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎ లక్ష్మీనారాయణ తో పాటు కేంద్ర బలగాల అధికారులు, స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# అనుమానాస్పద స్థితిలో వికలాంగుడి మృతి

**సూర్య మల్లాపూర్**



అనుమానాస్పద స్థితిలో వికలాంగుడు మృతి చెందిన విషాద ఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. మల్లాపూర్ గ్రామానికి చెందిన వరికుప్పల రాజేందర్ (34) పుట్టుకతోనే వికలాంగుడు కుటుంబీకుల పోషణ, నెలసరి పెన్షన్ తో జీవనం సాగించేవాడు. మల్లాపూర్ శివారు స్మశాన వాటిక ప్రాంతంలో శనివారం సాయంత్రం మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మెట్‌పల్లి సిఐ నవీన్, మల్లాపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గుర్తించారు. పోస్ట్ మార్టం నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది

## - శనివారం సాయంత్రం 5 గంటల నుండి సోమవారం సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది

## - వేములవాడ డిఎస్పీ : కె. నాగేంద్రచారి

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో శనివారం సాయంత్రం 5 గంటల సమయం వరకు పార్లమెంట్ ఎన్నికల ప్రచార పర్వం ముగిసిందని వేములవాడ డిఎస్పీ కె. నాగేంద్రచారి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం సాయంత్రం 5 గంటల తరువాత ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే చర్యలు తప్పవని, శనివారం సాయంత్రం 5 గంటల నుండి సోమవారం సాయంత్రం 6 గంటల వరకు వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, శనివారం సాయంత్రం 5 గంటల తరువాత ఎన్నికల ప్రచారం నిర్వహించే ఎన్నికల ప్రచారాల వాహనాలను సీజ్ చేస్తామని, అలాగే మైక్ ల ద్వారా ప్రచారం చేయరాదన్నారు. ఎవరు కూడా ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఫలానా వ్యక్తి కి ఓటు వేయాలని ఒత్తిడికి గురి చేయవద్దని,అలాగే ఎలాంటి ప్రలోభాలకు గురి చేసినా, ఎవరైనా ఇబ్బంది కల్గిస్తున్నారని సమాచారం అందిస్తే,చట్టపరంగా నాన్- బెయిల్ కేసులు నమోదు చేస్తామని,ఎన్నికల నిబంధనలు కఠిన తరంగా ఉంటాయని,ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తే తర్వాత తీవ్రంగా బాధపడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎవరికి వచ్చిన వ్యక్తులకు స్వేచ్ఛగా ఓటు వేసుకోవచ్చని, ఎవరి గ్రామాల్లో వారే ఉండాలి, బయటి వ్యక్తులు గ్రామాలను వీడాలని,గతంలో నిబంధనలను అతిక్రమించిన వారి ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. మీరూ నిబంధనలు అతిక్రమించి బాధపడవద్దని వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు డిఎస్పీ కె. నాగేంద్రచారి సూచించారు.